ఆంధ్రజ్యోతి
ఏలూరు
జిల్లా వార్తలు
5
బుధవారం 18 నవంబరు 2026



పెద్ద పులికి ఏమైంది..?

వారం రోజులుగా ఎనిమిది మండలాలు చుట్టేసింది

- మెడలో రేడియో కాలర్ సిగ్నల్స్ వల్లే మానసిక స్థితిలో మార్పు వచ్చిందా?
- వైజాగ్ జూ నుంచి తీసుకొచ్చి పాపికొండల్లో వదిలితే.. దారి తప్పిన వైనం.. జనంలో భయం..



వేలేరుపాడు, నవంబరు 17(ఆంధ్రజ్యోతి):నిన్నటి వరకూ దట్టమైన అడవుల్లో గడిపిన ఆ పెద్దపులి.. ఇప్పుడు అనూహ్యంగా జనవాసాల్లోకి వచ్చేస్తోంది. ఉన్నచోట ఉండకుండా.. గంటల వ్యవధిలోనే ఊళ్లకు ఊళ్లను దాటేస్తూ ప్రజల కంటి మీద కునుకులేకుండా చేస్తోంది. మైదాన ప్రాంతాల్లో పశువుల కట్టడి కారణంగా ఆహారం దొరక్కపోవడంతో గతి తప్పినట్లు వ్యవహరిస్తూ ఊర్ల మధ్య యథేచ్ఛగా సంచరిస్తోంది. కేవలం వారం రోజుల వ్యవధిలో ఏకంగా ఎనిమిది మండలాలను చుట్టేసిందంటే దాని సంచారం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఆకలితో అల్లాడుతూ..

ఈ నెల 9న వేలేరుపాడు మండలం కొత్తూరు చేరుకున్న పెద్దపులి.. అక్కడ ఒకేరోజు మూడు ఆవులను చంపేసింది. మరుసటి రోజు అదే గ్రామ సమీపంలో మరో ఆవును హతమార్చి తినేసింది. అక్కడి నుంచి రామవరం అటవీ ప్రాంతం గుండా ప్రయాణించి తెలంగాణలోని అశ్వారావుపేట మండలం గుమ్మడివల్లి పరిసరాలకు చేరుకుంది. ఆ తర్వాత అకస్మాత్తుగా దిశ మార్చుకుని.. ఏకంగా 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న జీలుగుమిల్లి చేరుకుని గ్రామ కూడలిలో దర్జాగా తిరిగింది. తెల్లారేసరికి టి.నరసాపురం మండలంలోకి ఎంట్రీ ఇచ్చి, అక్కడి నుంచి తెలంగాణలోని దమ్మపేట మండలం వైపు వెళ్లింది. మళ్లీ ఏపీలోని చింతలపూడికి చేరుకుని అక్కడ బెంబేలెత్తించిన తర్వాత.. చాట్రాయి మండలానికి వచ్చింది. అక్కడి నుంచి మంగళవారం ఉదయానికి లింగపాలెం మండలానికి చేరుకుని.. పక్కనే ఉన్న మామిడి తోటలో విశ్రమిస్తోంది.

ఆరు రోజులుగా దాడుల్లేవు

వేలేరుపాడులో 10న పశువులను చంపిన తర్వాత, పల్లెపోరు తొలి విడత నామినేషన్ల ఘట్టం ముగిసి, రెండో విడతకు తెరలేచింది. గడిచిన మూడు రోజులుగా 11 మండలాల్లోని 177 గ్రామాల సర్పంచ్ పదవులకు, 1896 వార్డులకు 6151 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇందులో సర్పంచ్ పదవులకు 997, వార్డులకు 5,154 వచ్చాయి. రెండో విడత జరిగే ఎన్నికలకు ఎనిమిది మండలాల్లోని 194 గ్రామాల్లోని సర్పంచ్ పదవులకు, 1972 వార్డు సభ్యులకు బుధవారం నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు.

(మిగతా 8వ పేజీలో)

జడ్పీ పీఠంపై నవ్యశ్రీ!

(ఏలూరు-ఆంధ్రజ్యోతి):

- వైస్ చైర్మన్ పదవి కోసం జనసేన, బీజేపీల మధ్య తీవ్ర పోటీ
- రేసులో విక్రమ్ కిశోర్, రమేశ్, గణపతి
- నేడు వెలువడనున్న అధికారిక ప్రకటన
- రేపే ఎంపీపీ, వైస్ ఎంపీపీల ఎన్నిక



ఏలూరు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పీఠాన్ని పెదవేగి జడ్పీటీసీగా ఏకగ్రీవంగా ఎన్నికైన చింతమనేని సాయి నవ్యశ్రీ అధిరోహించనున్నారు. ఈ మేరకు బుధవారం అధికారిక ప్రకటన వెలువడనుంది. ఈ నెల 20వ తేదీన చైర్‌పర్సన్‌గా చింతమనేని కుమార్తె నవ్యశ్రీ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆ రోజు అక్వాన్ తుఫాన్ వల్ల భారీ వర్షాలు వుంటే మరో రోజుకు వాయిదా పడే అవకాశాలు వున్నాయి. ఇక జడ్పీ వైస్ చైర్మన్ పదవి కోసం మాత్రం మిత్రపక్షాలైన బీజేపీ, జనసేనల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. వైస్ చైర్మన్ పీఠాన్ని పెదపాడు జడ్పీటీసీగా గెలిచిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు చౌటపల్లి విక్రమ్‌కిశోర్‌కు ఇప్పించాలని కమలనాథులు గట్టిగా ప్రయత్నిస్తున్నారు. సామాజిక సమీకరణాల రీత్యా ఆయనకే అవకాశం ఉన్నా.. జడ్పీ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ రెండు కీలక పదవులూ దెందులూరు నియోజకవర్గానికే ఇస్తే ఎలా? అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. మరోవైపు బరిలో నిలిచిన ఆరు స్థానాలకు గాను ఐదు జెడ్పీటీసీలు గెలుచుకున్న జనసేన సైతం ఈ పదవిని ఆశిస్తోంది. కొయ్యలగూడెం నుంచి అత్యధిక మెజార్టీతో గెలిచిన వాడపల్లి రమేశ్(ఓసీ)కు ఈ పదవి దక్కుతుందన్న ఆసక్తి నెలకొంది. డీసీసీబీ మాజీ చైర్మన్ కారుమంచి రాంబాబు, సాయి వర్గంగా ముద్రపడిన రమేశ్ పేరు బలంగా వినిపిస్తోంది. అదే సమయంలో భీమడోలు జడ్పీటీసీ నిమ్మకాయల గణపతి పేరును ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు ప్రతిపాదించారు. దీంతో వైస్ చైర్మన్ గిరి ఎవరికి దక్కుతుందనేది ఆసక్తికరంగా మారింది.

ఎంపీపీ, వైస్ ఎంపీపీ స్థానాలపై ఉత్కంఠ

ఈ నెల 19న ఆయా మండలాల్లో ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఎన్నికల ప్రక్రియ జరగనుంది. కూటమి పార్టీల్లో పలుచోట్ల ఎంపీపీ అభ్యర్థులను సులభంగానే ఎంపిక చేసుకున్నప్పటికీ.. వైస్ ఎంపీపీల పంచాయితీ కొలిక్కిరాలేదు. బుధవారానికి దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఎంపీపీల విషయంలో ఎటువంటి టెన్షన్ లేకుండా.. ఏలూరు, భీమడోలు, ఉంగుటూరు, ద్వారకాతిరుమల, లింగపాలెం, కైకలూరు, కలిదిండి, ముదినేపల్లి, పోలవరం, బుట్టాయగూడెం, జంగారెడ్డిగూడెం తదితర మండలాల్లో కూటమి పార్టీలు ఏకాభిప్రాయంతో అభ్యర్థులను ఎంపిక చేశాయి. ఇక వైసీపీ నుంచి కుక్కునూరు, వేలేరుపాడు ఎంపీపీలు ఖరారు కాగా.. జీలుగుమిల్లి ఎంపీపీగా సున్నం ఉషారాణి పేరును మంగళవారం రాత్రి ఫైనల్ చేశారు. ఇక్కడ వైస్ ఎంపీపీ ఎవరనేది తేలలేదు. కొయ్యలగూడెంలో ఎంపీపీ పదవి కోసం టీడీపీ, బీజేపీల మధ్య పోటీ నెలకొంది. ఇది తేలితే అక్కడ వైస్ ఎంపీపీని జనసేనకు ఇచ్చే అవకాశం ఉంది. చింతలపూడిలో ఈ రెండు పదవుల వ్యవహారం ఇంకా ఓ కొలిక్కి రాలేదు. లింగపాలెం, పెదవేగిల్లో వైస్ ఎంపీపీ పదవులను టీడీపీకి.. దెందులూరు, పెదపాడుల్లో జనసేనకు కేటాయించే అవకాశాలు ఉన్నాయి.

మంత్రి ఇలాకాలో తేలని పందేరం

మంత్రి కొలుసు పార్థసారథి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో పదవుల పందేరం ఇంకా కొలిక్కి రాలేదు. నూజివీడు, ముసునూరు, చాట్రాయి, ఆగిరిపల్లి మండలాల్లో ఎంపీపీ, వైస్ ఎంపీపీల ఎంపికపై సందిగ్ధం కొనసాగుతోంది. ఈ నాలుగు మండలాల్లో ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా బుధవారం మంత్రి పార్థసారథి అభ్యర్థులను తేల్చే అవకాశం ఉంది. మరోవైపు కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి, కైకలూరు, పోలవరం మండలాల్లోనూ వైస్ ఎంపీపీ పదవుల కేటాయింపుపై ఇంకా స్పష్టత రాలేదు.

ఏలూరు కార్పొరేషన్‌లో ఏసీబీ తనిఖీలు

ఏలూరు టూటౌన్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): ఏలూరు కార్పొరేషన్ షరాబ్ కౌంటర్‌లో కోటి 31 లక్షల కుంభకోణానికి సంబంధించి మంగళవారం ఏసీబీ డీఎస్పీ డీవీ.కృష్ణారావు బృందం రికార్డులను పరిశీలించింది. నగదు మాయమైన కేసులో షరాబ్ జీ.శ్రీనివాసరావు, అటెండర్ కె.మోహనకృష్ణ, అకౌంటెంట్ కె. సీతా రామలింగేశ్వరి, ఆకౌంట్స్ అసిస్టెంట్ ఓ. రవి, మేనేజర్ సీహెచ్‌వీవీ ఎన్ మూర్తిను పలు అంశాలపై ప్రశ్నించారు.

6,151 నామినేషన్లు

177 గ్రామ పంచాయతీలకు

(ఏలూరు సిటీ-ఆంధ్రజ్యోతి):

- సర్పంచ్‌లకు 997, వార్డులకు 5,154
- తొలివిడత ముగిసింది.. నేటి నుంచి రెండో విడత స్వీకరణ
- 8 మండల్లాలోని 194 సర్పంచ్, 1,972 వార్డు పదవులకు ఎన్నికలు

జంగారెడ్డిగూడెం, కామవరపుకోట, బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి, కొయ్యలగూడెం, కుక్కునూరు, పోలవరం, టి.నరసాపురం, వేలేరుపాడు, చింతలపూడి, లింగపాలెం మండలాల్లోని 177 సర్పంచ్‌లకు మంగళవారం 405 మంది, 1,896 వార్డు సభ్యులకు 2,362 మంది నామినేషన్లు వేశారు. ఈ మూడు రోజుల్లో పడిన మొత్తం సర్పంచ్‌లకు 997, వార్డులకు 5,154 నామినేషన్లను బుధవారం అధికారులు పరిశీలిస్తారు. ఉపసంహరణ గడువు 21 వరకు వుంది. ఈలోగా పలుచోట్ల ఏకగ్రీవాలకు బుజ్జగింపు ప్రయత్నాలు మొదలయ్యాయి. 26వ తేదీ పోలింగ్ నిర్వహించి, అదేరోజు ఓట్ల లెక్కించి, ఫలితాలను వెల్లడిస్తారు.

నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

జిల్లాలో రెండవ విడత పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో బుధవారం నుంచి శుక్రవారం వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. భీమడోలు, కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి, నిడమర్రు, ఉంగుటూరు, ద్వారకాతిరుమల మండలాల్లో 194 సర్పంచ్‌లు, 1972 వార్డు సభ్యులకు 29న పోలింగ్ నిర్వహిస్తారు. 20 వరకు నామినేషన్ల స్వీకరణ జరుగుతుంది. 21న నామినేషన్ల పరిశీలన, 24 ఉపసంహరణకు గడువు విధించారు. 29 ఉదయం ఏడు నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్, రెండు నుంచి కౌంటింగ్ నిర్వహిస్తారు,

94 నామినేషన్ల కేంద్రాలు ఏర్పాటు

నామినేషన్ల స్వీకరణకు 94 నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. స్వేజ్-1 అధికారులు నామినేషన్ల స్వీకరిస్తారు. ఉదయం 10.30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు.

సర్పంచ్ పదవికి సాధారణ అభ్యర్థి మూడు వేలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు 1,500, వార్డులకు సాధారణ అభ్యర్థి వెయ్యి రూపాయలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులయితే రూ.500 డిపాజిట్‌గా చెల్లించాలి.

పోలింగ్ నిర్వహించేందుకు 2024 కేంద్రాలను ఏర్పాటుచేశారు. వీటిలో 1170 సాధారణ, 568 సమస్యాత్మక, 200 అతి సమస్యాత్మక, 86 అత్యంత సమస్యాత్మక కేంద్రాలు ఉన్నాయి.

4,19,290 మంది ఓటర్లకు పురుషులు 2,06,263, మహిళలు 2,13,014, ఇతరులు 13 మంది ఉన్నారు.

మండలం	సర్పంచ్‌లకు	వార్డులకు
జంగారెడ్డిగూడెం	105	570
కామవరపుకోట	93	505
బుట్టాయిగూడెం	123	519
జీలుగుమిల్లి	77	347
కొయ్యలగూడెం	126	587
కుక్కునూరు	55	299
పోలవరం	53	319
టి నరసాపురం	87	564
వేలేరుపాడు	40	197
చింతలపూడి	114	662
లింగపాలెం	124	585
మొత్తం	997	5154



చండూరు, శికాకోల్లు వారి అన్నప్రాసన ఆహ్వానం
మన అందరి నాయకుల చల్లని దీవెనలతో....

శ్రీ నరేంద్రమోదీ గారు ప్రధాన మంత్రి
శ్రీ రాహుల్ గాంధీ గారు ఎంపి
శ్రీ నారాచంద్రబాబు నాయుడు గారు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ పవన్ కళ్యాణ్ గారు గారు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి
శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి గారు, పార్లమెంట్ సభ్యురాలు
శ్రీ నందమూరి బాలకృష్ణ గారు, హిందూపురం-ఎమ్మెల్యే
శ్రీ నారా లోకేష్ గారు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు
ఎం.శ్రీ భరత్ గారు, ఎంపి విశాఖపట్నం
శ్రీ గద్దె రామ్మోహన్ గారు ఎమ్మెల్యే విజయవాడ తుస్ట్
శ్రీమతి వైఎస్ షర్మిల గారు ఎపి పిసిసి అధ్యక్షురాలు
శ్రీ రోషన్ కుమార్ గారు ఎమ్మెల్యే, చింతలపూడి
శ్రీనివాస్ గారు సర్పంచ్ తూర్పుగూడెం గ్రామం

చిన్నారి: కృతిక
ఆహ్వానించువారు: శికాకోల్లు రామయ్య, చుండూరు చంద్రశేఖర్ టీడీపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి
తేది: 18.11.2026 బుధవారం రోజు మ.1.00 గం.లకు
వేదిక: తూర్పుగూడెం గ్రామం, లింగపాలెం మండలం,ఏలూరు జిల్లా

Heritage FINLEASE హెరిటేజ్ ఫిన్‌లీజ్ లిమిటెడ్
ప్లాట్ నం.83, సర్వే నం.43 నుండి 45 & 48, ద్వారకా సమ్మిట్, కావూరిహిల్స్, హైదరాబాద్, తెలంగాణ - 500033, ఇండియా
అధీకృత అధికారి వివరాలు: పేరు: శ్రీ ఎన్. నాగేశ్వర్ రావు
ఇ-మెయిల్ ఐడి: nnrao@heritagefinlease.in, మొబైల్ నం: 7338860144
అనుబంధం-IV A (రూల్ 8(6) కి నిబంధనలు చూడండి)
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కి నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన
1) వాసిరెడ్డి హంసిని తల్లి యెర్నేని సీతాదేవి; 2) యెర్నేని మురారి తండ్రి నాగేంద్రనాథ్ (స్వర్గీయ), శ్రీమతి యెర్నేని సీతాదేవి భర్త నాగేంద్రనాథ్ (స్వర్గీయ)కు న్యాయవారసులు; 3) యెర్నేని వెంకట్ నాగేష్ తండ్రి నాగేంద్రనాథ్ (స్వర్గీయ), శ్రీమతి యెర్నేని సీతాదేవి భర్త నాగేంద్రనాథ్ (స్వర్గీయ)కు న్యాయవారసుల నుండి సెక్యూర్డ్ క్రెడిటార్, హెరిటేజ్ ఫిన్‌లీజ్ లిమిటెడ్‌కు చెల్లించవలసిన బకాయి **16.11.2026** నాటికి మొత్తం **రూ.1,05,42,267/-** (రూపాయలు ఒక కోటి ఐదు లక్షల నలభై రెండు వేల రెండు వందల అరవై ఏడు మాత్రమే) + **17.11.2026** నుండి వర్తించు బకాయి, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు వగైరా రికవరీ చేయడానికి సెక్యూర్డ్ క్రెడిటార్, హెరిటేజ్ ఫిన్‌లీజ్ లిమిటెడ్, ప్లాట్ నం.83, సర్వే నం.43 నుండి 46 & 48, 2వ అంతస్తు, ద్వారకా సమ్మిట్, కావూరిహిల్స్, గుట్టల బేగంపేట, హైదరాబాద్- 500033 కు తనఖాపెట్టబడిన, అధీకృత అధికారి ద్వారా లాంఛనప్రాయ స్వాధీనం చేసుకోబడినట్టి దిగువ వివరించబడిన స్థిరాస్తులు **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా"**, **"అక్కడ ఏమున్నదో అది"** మరియు **"అక్కడ ఏది ఉంటే అదే"** ప్రాతిపదికన **11.12.2026**న విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(ల)కు మరియు హామీదార(ల)కు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.
బ్యాంక్ కు జమ చేయవలసిన బయానా **09.12.2026**న లేదా ఆలోగా సా.5.00 గం. వరకు
స్థిరాస్తుల వివరణ, రిజర్వు ధర, డిపాజిట్ చేయవలసిన బయానా, వేలం తేది & సమయం మరియు బిడ్ పెంపుదల మొత్తం వివరాలు దిగువ తెలియజేయబడినవి:
ఆంధ్రప్రదేశ్, కైకలూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం క్రింద నమోదైన దాక్యుమెంట్ నం.4613/2021, తేది 29.10.2021 ప్రకారం కృష్ణ జిల్లా, కలిదిండి మండలం, కొండూరు గ్రామం వద్దగల ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో, ఆర్.ఎస్.నం.320/1B వద్ద శ్రీ యెర్నేని హంసిని, తల్లి స్వర్గీయ యెర్నేని సీతా దేవి (స్వర్గీయ) పేరున గల ఎ.1.00 సెంట్ల భూమి. **సరిహద్దులు:-** ఉత్తరం: శ్రీమతి యేర్నేని సీతాదేవి మిగిలిన భూమి, తూర్పు: ఉమ్మడి దారి, దక్షిణం: యేర్నేని మురారి భూమి, పశ్చిమం: పేటిటి మాత రామకృష్ణ భూమి.
రిజర్వు ధర: రూ.40,00,000/-; బయానా: రూ.4,00,000/- వేలం తేది: 11.12.2026, వేలం సమయం: ఉ.11.00 గం. నుండి సా.4.00 గం. బిడ్ పెంపుదల : రూ.25,000/-
హైదరాబాద్ వద్ద చెల్లింపు అయ్యేల ఏదైనా బ్యాంకు నుండి "హెరిటేజ్ ఫిన్‌లీజ్ లిమిటెడ్, హైదరాబాద్" పేరున డిడి/బిసి రూపంలో బయానా చెల్లించవలెను.
తనిఖీ మరియు ఏవేని సృష్టీకరణల కోసం కాగేరు బిడ్డర్లు సంప్రదించగలరు: అధీకృత అధికారి, ఫోన్ నం: **7338860144** లేదా **కంపెనీ అప్రూవ్డ్ రిజల్యూషన్ ఏజెంట్, మెసర్స్ శ్రీరామ అసోసియేట్స్, సెల్ నంబర్లు: 9440887967, 9701905552,** మరియు ఆన్‌లైన్ వేలం సర్వీస్ ప్రొవైడర్ **మెసర్స్ 4 క్లోజర్, మరియు https://bankauctions.in/ Portal** ద్వారా ఆన్‌లైన్‌లో కూడా నిర్వహించబడును. కాగేరు బిడ్డర్లు తమ బిడ్లను దాఖలు చేసేముందు మరియు ఇ-వేలంలో పాల్గొనే ముందు ఇ-వేలం వివరాలు, అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల గురించి సమాచారం కోసం **మొబైల్: +91-8142000062/66, ల్యాండ్‌లైన్ నం: 040-23736405**లో సంప్రదించవచ్చును **మరియు (శ్రీ ప్రకాశ్, సెల్ నం: 8142000064 (prakash@ bankauctions.in)** వారిని కూడా సంప్రదించవచ్చును.
గమనిక: అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీలోగా బకాయిలను పూర్తిగా తిరిగి చెల్లించనిచో పైన పేర్కొన్న తేదీన ఆస్తి యొక్క ఇ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/హామీదారులకు ఇది నోటీసుగా కూడా ఉంటుంది.
తేది : 16.11.2026 అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ హెరిటేజ్ ఫిన్‌లీజ్ లిమిటెడ్

Heritage FINLEASE హెరిటేజ్ ఫిన్‌లీజ్ లిమిటెడ్
ప్లాట్ నం.83, సర్వే నం.43 నుండి 45 & 48, ద్వారకా సమ్మిట్, కావూరిహిల్స్, హైదరాబాద్, తెలంగాణ - 500033, ఇండియా
అధీకృత అధికారి వివరాలు: పేరు: శ్రీ ఎన్. నాగేశ్వర రావు
ఇ-మెయిల్ ID: nnrao@heritagefinlease.in, మొబైల్ నం: 7338860144.
అనుబంధం-IV-A
(రూల్ 8(6) కి నిబంధనలు చూడండి)
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కి నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
రుణగ్రహీతలు మెసర్స్ వాలిడస్ ప్రాజెక్ట్స్ దీనికి ప్రాతినిధ్యంవహించు మేనేజింగ్ పార్ట్‌నర్ తుమ్మల శివప్రసాద్, 1. మెసర్స్ వాలిడస్ ప్రాజెక్ట్స్, (2) శ్రీ శివప్రసాద్ తుమ్మల, తండ్రి వెంకటేశ్వర రావు తుమ్మల, (3) శ్రీ మంతెన అనిల్ చక్రవర్తి, తండ్రి గాంధీరాజు మంతెన (4) శ్రీ యెర్నేని మురారి, తండ్రి నాగేంద్రనాథ్ యెర్నేని (స్వర్గీయ) (5) శ్రీ యెర్నేని వెంకట నగేష్, తండ్రి నాగేంద్రనాథ్ యెర్నేని (స్వర్గీయ), (6) శ్రీమతి మంతెన దేవి, తండ్రి మంతెన గాంధీరాజు (రుణగ్రహీతలు) నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించవలసిన బకాయి **16.11.2026** నాటికి మొత్తం **రూ.2,97,84,622/-** (రూపాయలు రెండు కోట్ల తొంభై ఏడు లక్షల ఎనభై నాలుగు వేల ఆరు వందల ఇరవై రెండు మాత్రమే) **మరియు 17.11.2026** నుండి వర్తించు కాంట్రాక్చువల్ రేటు వంతున తదుపరి వడ్డీ రికవరీ చేయడానికి మెసర్స్ హెరిటేజ్ ఫిన్‌లీజ్ లిమిటెడ్, ప్లాట్ నం.83, సర్వే నం.43 నుండి 46 మరియు 48, 2వ అంతస్తు, ద్వారకా సమ్మిట్, కావూరి హిల్స్, గుట్టల బేగంపేట్, హైదరాబాద్-500033 సెక్యూర్డ్ క్రెడిటార్‌కు అధీకృత అధికారి ద్వారా తనఖాపెట్టబడిన/చార్జ్ చేయబడిన దిగువ వివరించబడిన స్థిరాస్తులు **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా"**, **"అక్కడ ఏమున్నదో అది"** మరియు **"అక్కడ ఏది ఉంటే అదే"** ప్రాతిపదికన **11.12.2026**న విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(ల)కు మరియు హామీదారు(ల)కు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. బ్యాంకుకు జమచేయవలసిన బయానా 09.12.2026న లేదా ఆలోగా సా.5.00గం.వరకు.
స్థిరాస్తుల వివరణ, రిజర్వు ధర, డిపాజిట్ చేయవలసిన బయానా, వేలం తేది & సమయం మరియు బిడ్ పెంపుదల మొత్తం వివరాలు దిగువ తెలియజేయబడినవి:
ఆస్తి నం.1: ఆంధ్రప్రదేశ్, కైకలూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద నమోదైన దాక్యుమెంట్ నం.2090/2021, తేది 15.06.2021 ప్రకారం కృష్ణ జిల్లా, కలిదిండి మండలం, కొండూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, ఆంజనేయ స్వామి గుడి సమీపాన గల ఆర్ఎస్ నం.320/1బి వద్దగల శ్రీ యేర్నేని మురారి, తండ్రి నాగేంద్రనాథ్ పేరున గల ఖాళీ భూమి ఎ.1.00 సెంట్ల విస్తీర్ణ భూమి యావత్తు. **సరిహద్దులు: తూర్పు: ఉమ్మడి మార్గం, పశ్చిమం:** బొర్ర నాగేశ్వరరావు ఆస్తి, **ఉత్తరం:** దాత ఆస్తి, **దక్షిణం:** వాలిడస్ ప్రాజెక్ట్ ఆస్తి.
ఆస్తి నం.2: ఆంధ్రప్రదేశ్, కైకలూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద నమోదైన దాక్యుమెంట్ నం.2091/2021, తేది 15.06.2021 ప్రకారం కృష్ణ జిల్లా, కలిదిండి మండలం, కొండూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, ఆంజనేయ స్వామి గుడి సమీపాన గల ఆర్ఎస్ నం.320/1బి వద్దగల మెసర్స్ వాలిడస్ ప్రాజెక్ట్స్ పేరున గల వ్యవసాయేతర భూమిగా మార్చబడిన ఎ.1.00 సెంట్ల విస్తీర్ణ భూమి యావత్తు. **సరిహద్దులు: తూర్పు: ఉమ్మడి మార్గం, పశ్చిమం:** బొర్ర నాగేశ్వరరావు ఆస్తి, **ఉత్తరం:** యేర్నేని మురారి ఆస్తి, **దక్షిణం:** విక్రేత ఆస్తి.
రిజర్వు ధర: రూ.80,00,000/-; బయానా: రూ.8,00,000/- వేలం తేది: 11.12.2026, వేలం సమయం: ఉ.11.00 గం. నుండి సా.4.00 గం. బిడ్ పెంపుదల : రూ.25,000/-
తనిఖీ మరియు ఏవేని సృష్టీకరణల కోసం కాగేరు బిడ్డరు సోమవారం నుండి శనివారం వరకు పనిరోజులలో కార్యాలయ వేళల్లో సంప్రదించగలరు: అధీకృత అధికారి, ఫోన్ నం: **7338860144** లేదా **కంపెనీ అప్రూవ్డ్ రిజల్యూషన్ ఏజెంట్, మెసర్స్ శ్రీరామ అసోసియేట్స్, సెల్ నంబర్లు: 9440887967, 9701905552.**
హైదరాబాద్ వద్ద చెల్లింపు అయ్యేలా ఏదైనా బ్యాంకు నుండి "హెరిటేజ్ ఫిన్‌లీజ్ లిమిటెడ్, హైదరాబాద్" పేరున డిడి/బిసి రూపంలో బయానా చెల్లించవలెను మరియు బిడ్డర్లు ఇ-వేలంలో భాగమయ్యే ముందు మరియు తమ బిడ్ల దాఖలుకు ముందు వెబ్‌పోర్టల్ **https://bankauctions.in/**పై అందుబాటులో ఉన్న ఇ-వేలం సవివర నియమ నిబంధనను దర్శించవలసిందిగా సూచించడమైనది మరియు సర్వీస్ ప్రొవైడర్ **మెసర్స్ 4 క్లోజర్, ల్యాండ్‌లైన్ నం: 040-23736405/మొబైల్ నం.: 8142000062/66** లో సంప్రదించవచ్చును **మరియు ఇ-వేలం వివరాల సమాచారం కొరకు (శ్రీ ప్రకాశ్, సెల్ నం: 8142000064 (prakash@ bankauctions.in)** వారిని కూడా సంప్రదించవచ్చును.
గమనిక: అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీలోగా బకాయిలను పూర్తిగా తిరిగి చెల్లించనిచో పైన పేర్కొన్న తేదీన ఆస్తి యొక్క ఇ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/హామీదారులకు ఇది నోటీసుగా కూడా ఉంటుంది.
తేది : 16.11.2026 అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ హెరిటేజ్ ఫిన్‌లీజ్ లిమిటెడ్

అక్వాన్ హై అలర్ట్

19, 20 తేదీల్లో అతి భారీ వర్షాలు

- 120 నుంచి 145 కి.మీ. వేగంతో విరుచుకుపడనున్న పెనుగాలులు

(ఏలూరు సిటీ-ఆంధ్రజ్యోతి):

బంగాళాఖాతంలో ఉగ్రరూపం దాల్చుతున్న అక్వాన్ తీవ్ర తుఫాన్ ఏలూరు జిల్లావాసుల కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. ఈ నెల 19 నాటికి ఇది అతి తీవ్ర తుఫాన్‌గా మారి, 20న నెల్లూరు-విశాఖపట్నం మధ్య తీరం దాటనుందని వాతావరణ శాఖ ప్రకటించింది. తీరం దాటే సమయంలో 120 నుంచి 145 కి.మీ వేగంతో పెనుగాలులు వీస్తాయని, దీని ప్రభావంతో ఏలూరు జిల్లాలో 19, 20 తేదీల్లో ఆకస్మిక వరదలతో కూడిన అతి భారీ వర్షాలు కురవనున్నాయని అధికారులు హెచ్చరించారు. మంగళవారం సాయంత్రం నుంచే జిల్లాలో వాతావరణం మేఘావృతమై చల్లటి గాలులు మొదలయ్యాయి. పెనుగాలుల సమయంలో పొలాల్లోని షెడ్లలో ఎవరూ ఉండొద్దని, పంపుసెట్ల విద్యుత్ సరఫరా నిలిపివేయాలని జిల్లా యంత్రాంగం హెచ్చరించింది.



అన్నదాతల్లో గుబులు..

వారం వ్యవధిలో వచ్చిన అర్నాబ్, మురసు తుఫాన్ల విధ్వంసం నుంచి జిల్లా రైతాంగం కోలుకోలేదు. లక్షా 98 వేల ఎకరాల్లో వరి సాగు చేయగా, 15 మండలాల్లో 40 వేల ఎకరాల పంట పూర్తిగా దెబ్బతింది. ఇప్పుడు చేతికొచ్చిన మిగిలిన పంట మాసూళ్ల సమయంలో అక్వాన్ రూపంలో మళ్లీ ముప్పు పొంచి ఉండటంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు.

అరటి గెలలను కోసేయండి

మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దని, రైతులు కోసిన వరి, పత్తిని సురక్షిత ప్రాంతాలకు చేర్చాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. జిల్లాలో 400 హెక్టార